ాదిగూడ, లటలకు చాటు కల్పించాలని కోరామన్నారు.

మోటార్లకు మీటర్లు బిగించొద్దు

- దరఖాస్తు చేసుకున్న నెల రోజుల్లో ట్రాన్స్‌ఫార్మర్లు బిగించాలి
- ఈఆర్‌సీకి అన్నదాతల వినతి

దిశ, తెలంగాణ బ్యూరో: అన్నదాతలు వినియోగించే మోటార్లకు ఎట్టి పరిస్థితుల్లోనూ మీటర్లు బిగించవద్దని ఫిక్కీ ప్రతినిధులు, భారతీయ కిసాన్ సంఘ్ ప్రతినిధులు, రైతులు ఈఆర్సీని కోరారు. దరఖాస్తు చేసుకున్న నెల రోజుల్లోనే ట్రాన్స్ ఫార్మర్లు బిగించేలా విద్యుత్ సంస్థలు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. విద్యుత్ ప్రమాదంలో రైతులు మరణిస్తే చెల్లించే ఎక్స్ గ్రేషియాను రూ. 15 లక్షలకు పెంచాలని విజ్ఞప్తి చేశారు. మంగళవారం హైదరాబాద్ లోని కల్యాణ్ నగర్ లో గల విద్యుత్ నియంత్రణ భవన్ లో రాష్ట్ర సలహా కమిటీ (ఎస్ఏసీ) సమావేశం ఈఆర్ సీ చైర్మన్ జస్టిస్ దేవరాజు నాగార్జున్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కరెంటు బిల్లులు పెంచొద్దని టీజీ ఈఆర్సీని వినియోగదారులు కోరారు. ఈ సందర్భంగా నాగార్జున్ మాట్లాడుతూ నాణ్యమైన విద్యుత్ సరఫరాకు సరైన విధానాలు అమలు చేయాలని డిస్కం లకు సూచించారు. పునరుత్పాదక ఇంధన వనరులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. ఎస్పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి మాట్లాడుతూ విద్యుత్ డిమాండ్, సరఫరా సమతుల్యతను కాపాడేందుకు కొన్ని సందర్భాల్లో విద్యుత్ కొనుగోలు చేయాల్సి వస్తుందని వివరించారు. సమావేశంలో ట్రాన్స్ కో సీఎండీ కృష్ణభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న అధికారులు

అనుదినం... జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

విద్యుత్ రంగానికి ఉజ్వల భవిష్యత్

- ఎస్ఏసీ మీటింగ్‌లో టీజీఈఆర్సీ చైర్మెన్ జస్టిస్ డీ నాగార్జున

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రాష్ట్రంలో విద్యుత్ రంగానికి ఉజ్వల భవిష్యత్ ఉన్నదని తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి (టీజీఈఆర్సీ) చైర్మెన్ జస్టిస్ డీ నాగార్జున తెలిపారు. 2003 విద్యుత్ చట్టం వల్ల ఆ రంగంలో పోటీతత్వం పెరిగి, వినియోగదారులకు తక్కువ ధరకు నాణ్యమైన విద్యుత్ లభిస్తుందని అభిప్రాయపడ్డారు. టీజీఈఆర్సీ రాష్ట్రస్థాయి సలహా మండలి సమావేశం మంగళవారంనాడిక్కడి విద్యుత్ నియంత్రణ భవన్‌లో చైర్మెన్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రిడ్ స్థిరత్వం, సమన్వయ సవాళ్లను ప్రస్తావించారు. ఎలక్ట్రిసిటీ స్టోరేజీ, పంప్డ్ స్టోరేజ్, బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ విభాగాల్లో పెట్టుబడుల అవకాశాలను వివరించారు. వివిధ విభాగాల నుంచి సమావేశానికి హాజరైన సలహామండలి సభ్యులు విద్యుత్ సరఫరా, కొనుగోళ్లు, ప్రభుత్వ నిర్ణయాలు తదితర అంశాలపై మాట్లాడారు. సమావేశంలో టీజీట్రాన్స్‌కో సీఎమ్‌డీ డీ కృష్ణభాస్కర్, జేఎమ్‌డీ సీ శ్రీనివాసరావు, టీజీఎస్పీడీసీఎల్ సీఎమ్‌డీ కే వరుణ్‌రెడ్డి, సెస్ సిరిసిల్ల మేనేజింగ్ డైరెక్టర్ పీ విజేందర్‌రెడ్డి, టీజీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

Date: 05/03/2025, Edition: HYDERABAD MAIN, Page: 7
Source : https://epaper.navatelangana.com/

విద్యుత్ ప్రమాదంలో మరణిస్తే రూ.15 లక్షల పరిహారమివ్వాలి

- **రాష్ట్ర విద్యుత్ సలహా కమిటీ సమావేశంలో సభ్యుల డిమాండ్**

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలో ఎక్కడైనా ప్రమాదవశాత్తు కరెంటు తీగలు తగిలి లేదా ఇంకేదైనా విద్యుత్ ప్రమాదం వల్ల ఎవరైనా చనిపోతే ప్రస్తుతం ఇస్తున్న రూ.ఐదు లక్షల పరిహారాన్ని రూ.15 లక్షలకు పెంచాలని రాష్ట్ర విద్యుత్ సలహా కమిటీ సభ్యులు డిమాండ్ చేశారు. మంగళవారం విద్యుత్ నియంత్రణ మండలి(ఈఆర్‌సీ) కార్యాలయంలో జరిగిన కమిటీ సమావేశంలో పలువురు సభ్యులు మాట్లాడుతూ.. నాణ్యమైన కరెంటు సరఫరా చేయడంతో పాటు ప్రజల ప్రాణాలకు కూడా రక్షణ కల్పించాలని కోరారు. కమిటీ సభ్యుడు, మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్‌రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ బోర్లకు రైతులు దరఖాస్తు చేసిన నెల రోజుల్లోనే ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలని సూచించారు.

భారతీయ కిసాన్ సంఘ్, ఫిక్కీ ప్రతినిధులు మాట్లాడుతూ రాష్ట్రంలో కరెంటు సరఫరా మెరుగ్గా ఉందని, అయితే డిస్కంల నష్టాలను తగ్గించాలని ఈఆర్‌సీకి సూచించారు. ప్రభుత్వ కార్యాలయాలకు, పథకాలకు వినియోగించే విద్యుత్ బిల్లుల బకాయిలు ప్రభుత్వం నుంచి డిస్కంలు వసూలు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. డిస్కంల వద్ద మిగులు విద్యుత్ ఉందని చెబుతూ బయటి మార్కెట్‌లో తాత్కాలికంగా ఎందుకు కొంటున్నారని కమిటీ సభ్యులు ప్రశ్నించారు.

ఉత్తర డిస్కం సీఎండీ వరుణ్‌రెడ్డి సమాధానమిస్తూ ప్రతిరోజూ కొంత సమయం గరిష్ఠ డిమాండ్ వల్ల ఆ సమయంలో ఏర్పడే కొరతను తీర్చడానికి కొంత కరెంటును తాత్కాలికంగా కొంటున్నామని, ఇతర సమయాల్లో మిగులు ఉంటోందని వివరించారు. బయట తక్కువ ధరలకే కొంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈఆర్‌సీ ఛైర్మన్ జస్టిస్ నాగార్జున మాట్లాడుతూ వచ్చే ఆర్థిక సంవత్సరానికి కరెంటు ఛార్జీలను పెంచవద్దని, ఆమేరకు ప్రభుత్వం రాయితీ సర్దుబాటు చేస్తుందని డిస్కంలు ప్రతిపాదనలు ఇచ్చాయని తెలిపారు.

Namaste Telangana - 05.03.2025

విద్యుత్తు చార్జీల పెంపు లేనట్టే

ఈఆర్సీ అడ్వైజరీ కమిటీ సమావేశంలో వెల్లడి

హైదరాబాద్, మార్చి 4 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో విద్యుత్తు చార్జీల పెంపుపై సర్కారు వెనక్కి తగ్గింది. వచ్చే ఆర్థిక సంవత్సరంలో పాత టారిఫే ఉంటుందని స్పష్టతనిచ్చింది. ఇప్పటికే పరిపాలన సహా పలు అంశాల్లో ప్రభుత్వం దారుణంగా విఫలమైందంటూ ప్రజల నుంచి వ్యతిరేకత వ్యక్తమవుతుండగా.. విద్యుత్తు చార్జీలు పెంచితే అసలుకే మోసం వస్తుందని సర్కారు భావిస్తున్నట్టు తెలిసింది. ఈ నేపథ్యంలోనే పాత టారిఫ్‌నే కొనసాగించాలని నిర్ణయించింది. తెలంగాణ విద్యుత్తు నియంత్రణ మండలి అడ్వైజరీ కమిటీ సమావేశాన్ని మంగళవారం ఎర్రగడ్డలోని విద్యుత్తు నియంత్రణ భవన్‌లో నిర్వహించారు. ఈఆర్సీ చైర్మన్ జస్టిస్ దేవరాజు నాగార్జున అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ట్రాన్స్‌కో సీఎండీ కృష్ణభాస్కర్, జేఎండీ శ్రీనివాసరావు, టీజీఎన్పీసీఎల్ సీఎండీ వరుణ్‌రెడ్డి హాజరయ్యారు. టీజీఎన్పీసీఎల్ సీఎండీ వరుణ్‌రెడ్డి మాట్లాడుతూ 2025 - 26 సంవత్సరంలో చార్జీలు పెంచబోమని ఈ సమావేశంలో ప్రకటించారు.

కరెంట్ షాక్ మృతుల పరిహారాన్ని 15 లక్షలకు పెంచాలి: పట్లోళ్ల శశిధర్‌రెడ్డి

విద్యుత్తుషాక్ మరణాలకు పరిహారాన్ని రూ.15 లక్షలకు పెంచాలని మెదక్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత పట్లోళ్ల శశిధర్‌రెడ్డి ఈ సమావేశంలో డిమాండ్ చేశారు. దరఖాస్తు చేసిన నెల రోజుల్లోనే ట్రాన్స్‌ఫార్మర్లు

బిగించాలని, మోటార్లకు, ఫీడర్లకు మీటర్లు పెట్టవద్దని కోరారు. మెదక్‌లో విద్యుత్తు ఉపకరణాలు సరఫరా చేసే స్టోర్స్‌ను నెలకొల్పాలని పట్లోళ్ల శశిధర్‌రెడ్డి కోరారు.

బకాయిలను ప్రతి నెలా విడుదల చేయాలి: టీఆర్వీకేఎస్

రైతులు, ఇతర రంగాలకు ఉచిత విద్యుత్తుకు సంబంధించిన బకాయిలను ప్రభుత్వం ప్రతి నెల విడుదల చేయాలని తెలంగాణ రాష్ట్ర విద్యుత్తు కార్మిక సంఘం గౌరవాధ్యక్షుడు కోడూరి ప్రకాశ్ సమావేశంలో డిమాండ్ చేశారు. నష్టాల నివారణకు రాష్ట్ర ప్రభుత్వానికి తగు సూచనలివ్వాలని కోరారు. సబ్‌స్టేషన్లు, జనరేటింగ్ స్టేషన్లల్లో సిబ్బంది లేమి సమస్యగా మారిందని, వెంటనే జూనియర్ లైన్‌మెన్ సహా ఇతర పోస్టులను రిక్రూట్ చేయాలని అన్నారు. ప్రతి నెలా ఉద్యోగులకు 5వ తేదీన జీతాలిస్తున్నారని, ఒకటో తేదీన సూచించారు.